క్లుప్తంగా

ఆది జాంబవంతుడి జయంతి

నాగారం : మాదిగల మూలదైవం ఆది జాంబవంతుడి జయంతి వేడుకలను మామిడిపల్లి గ్రామంలో జంబూద్వీప జనజాగృతి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది జాంబవంతుడి చిత్రపటానికి పూలు, పాలు, నవధాన్యాలతో అభిషేకం చేశారు. అనంతరం జంబూద్వీప జనజాగృతి జిల్లా కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాస్, చిప్పలపల్లి నాగార్జున మాట్లాడారు. బ్రాహ్మణ ఆధిక్యతను దిక్కరించిన యోధుడు జాంబవంతుడని కొనియాడారు. అలాగే డాక్టర్ విశారదన్ మహరాజ్ చేస్తున్న సాంస్కృతిక ఉద్యమం గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పేరాల పెద్ద శ్రీనివాస్, పేరాల శివశంకర్, పడిశాల వెంకన్న, ఇరుగు సోమక్క, పడిశాల వీరస్వామి, గద్దల యాదయ్య, ఇరుగు సోమయ్య, పేరాల వెంకటయ్య, పేరాల రామస్వామి, ఇరుగు దేవానందం, శ్రీను, వంశీ, బన్నీ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రైతులను తప్పుదోవ పట్టించేందుకే..

అర్వపల్లి : రైతులను తప్పుదోవ పట్టించడానికే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ ఆరోపించారు. మంగళవారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వవద్దని ఎక్కడా అనలేదని చెప్పారు. ఒక ఎకరానికి నీరు పట్టాలంటే ఒక గంట కరెంట్ చాలని, మూడెకరాలకు నీరు పట్టాలంటే మూడు గంటల సమయం పడుతుందని, రోజుకు సన్న చిన్నకారు రైతులకు 8 గంటల ఉచిత విద్యుత్ ఇస్తే సరిపోతుందని మాత్రమే అన్నారని చెప్పారు. రైతులను తప్పుదోవ పట్టించడానికి బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోడి సతీష్‌యాదవ్, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తుంగతుర్తి : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో తుంగతుర్తికి చెందిన తడకమళ్ల రామచంద్రమ్మకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.18వేల చెక్కును అందజేసి మాట్లాడారు. పేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు గుండగాని రాములుగౌడ్, నల్లు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్, రమేష్, కటకం వెంకటేశ్వర్లు, చెరుకు పరమేష్, తడకమల్ల రవికుమార్, తునికి సాయిలు, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామానికి చెందిన వేల్పుల భవాని అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఖమ్మంపాటి వెంకమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడు గుర్రం అమృతారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, నలబోలు లింగారెడ్డి, గోపయ్య, జాల నాగరాజు, రామకృష్ణ, పేర్ల శ్రీధర్, లింగయ్య, సుధీర్, శ్రీనివాస్, పవన్ పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీలు



తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

చివ్వెంల : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం చివ్వెంల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. జనాభా పెరుగుదల వల్ల జరిగే అనార్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలబాలికలకు వేస్తున్న నులిపురుగుల నివారణ మందులను తమ పిల్లలకు తప్పకుండా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి బి.శ్రీనివాస్‌రాజు, మండల వైద్యాధికారి భవాని, హెచ్‌వన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుదర్శన్, జిల్లా అధ్యక్షుడు బూతరాజు సైదులు, డివిజన్ అధ్యక్షుడు వెంకన్న, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ ఒక్కటే ఉత్తమ మార్గం

తుంగతుర్తి : జనాభా పెరుగుదలను అరికట్టుటకు కుటుంబ నియంత్రణ ఉత్తమ మార్గం అని డాక్టర్ ఝాన్సీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా, జూలై నెల డెంగీ నివారణ మాసం సందర్భంగా వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. జనాభా పెరుగుదలతో అనేక అనార్థాలు కలుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిర్మల, పీహెచ్ఎన్ సైదమ్మ, హెచ్ఈఓ సముద్రాల సూరి, వైద్య సిబ్బంది జయానంద్, చారి, గాజుల సోమన్న, యాదగిరి, నవీన్, భాస్కర్, నాగరాజు, భారతి, జయమ్మ, రూప, స్వాతి, స్వప్న, రజిత, ఆఫ్రిన్, స్వర్ణలత, ఉమ, మౌనిక, నాగలక్ష్మి, శైలజ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

తిరుమలగిరి : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. జనాభా పెరుగుదల వల్ల వచ్చే సమస్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం.పద్మారెడ్డి, కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్, రామచంద్రం గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగాచారి, లక్ష్మణ్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కీటక జనిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ సాహితి తెలిపారు. మంగళవారం తిరుమలగిరిలో డెంగీ నివారణ మాసోత్సవాల సందర్భంగా వైద్య సిబ్బందిచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చు నాయక్, హెచ్ఈఓ షాబుద్దీన్, నర్సయ్య, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా మర్బిలిటీ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు జిల్లా కీటక జనిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ సాహితి మంగళవారం డిజబులిటీ మేనేజ్‌మెంట్ కిట్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, హెచ్ఈఓలు షాబుద్దీన్, నర్సయ్య, వైద్యసిబ్బంది గుంతకండ్ల ప్రవీణ్‌రెడ్డి, శోభారాణి, కవిత, యాదగిరి, ఆశలు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

జాగ్రత్తలు తీసుకోవాలి

అర్వపల్లి : బోధకాలు వ్యాధిగ్రస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ జిల్లా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ సాహితి కోరారు. మంగళవారం జాజిరెడ్డిగూడెంలో వ్యాధుల నివారణపై గ్రామస్తులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. వ్యాధిగ్రస్తులకు బోధకాల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ చరణ్, హెచ్ఈఓలు షాబుద్దీన్, నర్సయ్య, హెల్త్ అసిస్టెంట్ కుంభం వీరయ్య, ఏఎన్ఎంలు సైదమ్మ, శకుంతల, ఆశాకార్యకర్తలు సైదమ్మ, వసంత, పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో బోధకాలు రోగులకు కిట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ సాహితి



నాగారంలో ఫైలేరియా కిట్లను పంపిణీ చేస్తున్న జిల్లా అధికారి డాక్టర్ సాహితి

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తుంగతుర్తి : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నేడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చివ్వెంల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల పట్ల అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ జూలై 12న చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భానోతు వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సుమన్, శ్రావణ్, శివ, సాయిరాం, రామకృష్ణ ఉన్నారు.

పెన్‌పహాడ్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బుధవారం జరిగే పాఠశాలలు, కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాణోతు వినోద్, తాళ్ల వినయ్, ఉజ్వల్, రాము, గోపి, అఖి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

అర్వపల్లి : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో మంగళవారం జాజిరెడ్డిగూడెంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాహితి, సీహెచ్ఓ చరణ్, కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, ఏఎన్ఎంలు శకుంతల, సైదమ్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

పెన్‌పహాడ్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీల సమస్యలను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 21వేలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు అమ్మని, సాయమ్మ, గోవిందమ్మ, ధనమ్మ, మల్లమ్మ, మహబూబా, సరిత, మానస, నాగరాజు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహాలకు జీపీ కార్మికుల వినతి



అర్వపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

అర్వపల్లి : నిరవధిక సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం అర్వపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. తమను పర్మనెంట్ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా నిరవధిక సమ్మె శిబిరాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు సందర్శించి కార్మికులకు మద్దతు తెలిపారు.

కార్మికుల వేతనాలను పెంచాలి

నూతనకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు రూ. 20వేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఆరు రోజులుగా కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలని వివిధ డిమాండ్లతో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు నెమ్మికల్లులో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు నసీంపేట సర్పంచ్ ముల్కలపల్లి రవిమాదిగ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తన్నీరు వెంకన్న, మండల అధ్యక్షుడు బండారు సైదులు, పిడమర్తి ప్రసాద్, బొడ్డు పీటర్, జలగం భిక్షం, పక్రుద్దీన్, వల్లోజు మధు, మాతంగి నాగయ్య, నవిలె శంకర్ ఉన్నారు.

చివ్వెంల : తమను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేస్తున్న పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్, ఈదయ్య, వెంకన్న, కృష్ణ, గోపాల్, వెంకులు, లక్ష్మి పాల్గొన్నారు.



నూతనకల్‌లో..



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్లులో..

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం



సూర్యాపేట రూరల్ : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తిరుమలగిరిలో..



అర్వపల్లిలో..

సూర్యాపేట రూరల్ : తెలంగాణలో రైతులకు విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జనగామ క్రాస్ రోడ్డు వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, మండల పార్టీ అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కక్కిరేణి నాగయ్య, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ముదిరెడ్డి సంతోష్‌రెడ్డి, ఎంపీటీసీ ఉప్పుల లక్ష్మమ్మ, సైదులు, సర్పంచ్‌లు చింతలపాటి మౌనికమధు, అలివేలు, భీమ్‌రెడ్డి, సుమతి, నాగరాజు, కవిత పాల్గొన్నారు.

తిరుమలగిరి : వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుమలగిరిలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, తెడ్డు భాస్కర్, యాకూబ్‌నాయక్, రవీందర్, నరోత్తమ్‌రెడ్డి, కౌన్సిలర్లు పత్తెపురం సరిత, కుదురుపాక శ్రీలత, గిలకత్తుల ప్రియలతా రాముగౌడ్, లక్ష్మయ్య, రాంబాబు, దానయ్య, సందీప్ నేత, ప్రవీణ్, సురేందర్, నాని పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతులకు అందించే 24 గంటల ఉచిత కరెంట్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యతిరేకంగా మాట్లాడాడని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అర్వపల్లిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, దేవస్థానం చైర్మన్ సీహెచ్. విద్యాసాగర్, గోసుల విజయ్, కడారి నరేష్, మామిడాల రాజలింగం, దావుల లింగయ్య, పొట్టిపాక సైదులు, బండెల వెంకన్న, పులిచెర్ల ప్రభు, కుంభం వెంకన్న, ఊషయ్య, భిక్షం, మల్లయ్య, యాదగిరి, లింగస్వామి, లింగమల్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఉచిత కరెంట్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని సూర్యాపేట-జనగామ జాతీయ రహదారిపై రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత కరెంట్ మూడు గంటలు ఇస్తే చాలని అనడం హేయమైన చర్యని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, గుంటకండ్ల ముకుందారెడ్డి, యారాల నర్సింహారెడ్డి, పాదిల రమేష్, ఈదుల కిరణ్, కన్నెబోయిన మల్లేష్, మాల్యాల అశోక్, తీగుళ్ల ప్రశాంత్, యాదగిరి, అనిల్, మురళీ, ఆంజనేయులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, బత్తుల సాయిలుగౌడ్, మొగుళ్ల వెంకన్న, బత్తుల విజయ్, నకిరేకంటి వెంకన్న, యాదగిరి పాల్గొన్నారు.

తుంగతుర్తి : రైతులకు ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై బీఆర్ఎస్ శ్రేణులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని రాములు, నల్లు రామచంద్రారెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమేష్, చెరుకు పరమేష్, తడకమల్ల రవికుమార్, తునికి సాయిలు, వెంకన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : రైతులకు 24 గంటల విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దురహంకారానికి నిదర్శనమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్లులో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముద్దం కృష్ణారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కసగాని బ్రహ్మం, గంపల దావీద్, యడవెల్లి ముత్తయ్య, బిజిగ సైదులు, పరకాల ఉపేందర్, ముల్కలపల్లి రవి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : తెలంగాణలో రైతులకు విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నాయకులు మామిడి అంజయ్య, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ రఫీ, కట్ల నాగార్జున, ఒగ్గు గోపి, దాసరి శ్రీను, జానకిరాములు, దంతాల వెంకన్న, మామిడి నాగయ్య, మమిడి శోభన్‌బాబు, ధర్మయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

మద్దిరాల : రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, సూరినేని నరసింహారావు, గుడ్ల వెంకన్న, రావుల వెంకన్న, మధుసూదన్, దామెర్ల వెంకన్న, వల్లపు యాకయ్య, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, లింగారెడ్డి, భూసాని ఉమామహేశ్వర్, సూరినేని తిర్మల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో..



తుంగతుర్తిలో..



నూతనకల్‌లో..



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్లులో..



పెన్‌పహాడ్‌లో..



మద్దిరాలలో..

తండాల్లో వైభవంగా సీత్లా పండుగ



తిరుమలగిరి : గుండెపురిలో సీత్లా పండుగలో పాల్గొన్న గిరిజనులు



తుంగతుర్తి : సూర్యతండాలో..

తిరుమలగిరి : బంజారాల ఆరాధ్య దైవం సీత్లా పండుగను మంగళవారం ఈదులపర్రె తండాలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పరదేష్‌నాయక్, కుమార్, నరేష్ పాల్గొన్నారు.


తుంగతుర్తి : ఆయా గిరిజన తండాల్లో గిరిజనులు మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచ్ యాకునాయక్, ఈరోజీ, రాంధన్, రవి, భిక్షం, రమేష్, శ్రీను, వెంకన్న, యాదగిరి, సోములు, రాములు, భూరి పాల్గొన్నారు.

అర్వపల్లి : తూర్పుతండాలో మంగళవారం సీత్లా పండుగను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో వార్డు సభ్యురాలు కెతావత్ పద్మ, శ్రీను, బాలు, పాచ్య, బూరియా, మంగ్తా, భిక్షం, రవి, దస్రు, సైదులు, మహిళలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని తండాల్లో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భూక్య సందీప్‌రాథోడ్, భూక్య హర్యానాయక్, జమ్లా, రామురాథోడ్, రాజు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు పండి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ గిరిజనులు సీత్లా పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు గిరిజన సంప్రదాయ దుస్తులతో నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ సీత్లాదేవికి పూజలు చేశారు.

నూతనకల్ : మండల పరిధిలోని తండాల్లో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు.



పెన్‌పహాడ్ : లాల్‌సింగ్ తండాలో..



అర్వపల్లి : తూర్పుతండాలో..



నూతనకల్ : సోమ్లాతండాలో..

మౌలిక వసతుల కల్పనకు ఆర్థికసాయం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో వాటర్ ప్లాంట్ మరమ్మతులకు, విద్యుత్ బల్బులు, తదితర వసతుల కల్పనకు మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రూ.70 వేల ఆర్థికసాయం అందించారు. ఆ నగదును స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ ఉమారాణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని రాములు గౌడ్, నల్లు రామచంద్రారెడ్డి, రమేష్, కటకం వెంకటేశ్వర్లు, చెరుకు పరమేష్, తడకమల్ల రవికుమార్, తునికి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పటిష్టతకు పాటుపడాలి

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి కోరారు. జాజిరెడ్డిగూడెం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నోముల నరేష్‌ను మంగళవారం అర్వపల్లిలో సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

సీఐ శివశంకర్‌కు సన్మానం

అర్వపల్లి : నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్‌ను జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ మంగళవారం కలిసి శాలువాతో సన్మానించారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని కోరారు. శాంతి భద్రతల విషయంలో తమ వంతు సహకారం అందజేస్తామని చెప్పారు.

కోదాడ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కేటీఆర్‌కు వినతి

కోదాడ : కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో కలిసి విజ్ఞప్తి చేసినట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ పెద్దచెరువు ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు మధ్యలో నిలిచిపోయినందున వాటిని పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. మిషన్ భగీరథ పనుల వల్ల అంతర్గత రహదారులు పాడైనందున వాటి మరమ్మతులకు, నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చెయాలని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

18న ఓపీఎస్ సాధన యాత్ర

కోదాడ : ఓపీఎస్ సాధన కోసం ఈ నెల 18న కోదాడలో జరిగే సంకల్ప సాధన యాత్రను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు కోరారు. మంగళవారం కోదాడ ఆర్డీఓ కార్యాలయం ముందు సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు.